క్లుప్తంగా

సైఫ్‌ను ఉరితీయాలి

మల్లాపూర్: మెడికో విద్యార్థిని ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను ఉరి తీయాలని, నిర్లక్ష్యం వహించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్ డిమాండ్ చేశారు. మల్లాపూర్ డివిజన్ బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాములు నాయక్ ఆధ్వర్యంలో మల్లాపూర్ సింగం చెరువు తండా నుంచి మల్లాపూర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మల్లాపూర్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు రాములు నాయక్, డివిజన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరిచారి, చింటూ నాయక్, కిషోర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

మల్లాపూర్: ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నెహ్రూనగర్‌కు చెందిన రాంపల్లి మల్లేష్ గౌడ్ అన్నారు. నెహ్రూనగర్ కేబుల్ చౌరస్తాలో దుర్గామాత ఆలయ పునర్‌నిర్మాణ పనులకు మల్లేష్‌గౌడ్ రేణుక దంపతులు రూ.11 వేల చెక్కును ఆలయ చైర్మన్ శంకర్ నాయక్‌కు అందజేశారు. అనంతరం మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

యోగాతో గుండె వ్యాధులకు చెక్

రామంతాపూర్: బాలభారతి స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన 'యోగాతో గుండె వ్యాధుల నివారణ' సదస్సుకు ఆయూష్ యోగా డైరెక్టర్ ప్రముఖ యోగా థెరపిస్ట్ డాక్టర్ దొడ్ల సత్యరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె వ్యాధుల నివారణ యోగా సాధనతో సాధ్యమవుతుందని, నిరంతరం యోగాసనాలు వేస్తే మధుమేహం, అధిక బరువు, బీపీ, థైరాయిడ్, కీళ్లనొప్పులు వంటి వ్యాధులు నివారణ అవుతాయన్నారు. రామంతాపూర్ బాలభారతి స్కూల్‌లో బుధవారం నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్: 92461 73775.

నేడు బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్



బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానిస్తున్న అభయ అసోసియేషన్ సభ్యులు

కాప్రా: అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, బీఎల్‌ఆర్ ట్రస్ట్ సంయుక్తంగా బుధవారం బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ సెంటర్‌ను నిర్వహించనున్నారు. కాప్రా డివిజన్ గాంధీనగర్ స్కూల్‌లో నిర్వహించే స్క్రీనింగ్ క్యాంప్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు బీఎల్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం సభ్యులు ఆహ్వానించారు.

ఆకస్మిక తనిఖీ



ఉప్పల్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ మంగళవాం ఉప్పల్ పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్, ఫార్మసీ, అవుట్ పేషంట్, టీకీకన్సల్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలో ప్రసవించిన నవజాత శిశువు ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరీక్షించారు.

మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

కుషాయిగూడ: దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చర్లపల్లి డివిజన్‌ను గ్రేటర్‌లో మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. నాగార్జుననగర్ కాలనీలో రూ.45 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, కాలనీవాసులు బాలనర్సింహ, వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంతయ్య, రవీందర్, అంజయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కుషాయిగూడ: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియన్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి అభిప్రాయపడ్డారు. ఈసీఐఎల్‌లోని సాయిసుధీర్ కళాశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, మహిళా చట్టాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సాయం అందని పేదలకు న్యాయ సేవాధికార సంస్థ న్యాయసాయం అందించేందుకు సిద్ధంగా ఉందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌ఐ ఉపేందర్‌యాదవ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మర్... ఫియర్...

- ట్రాన్స్‌ఫార్మర్స్ డేంజర్ బెల్స్
- మేల్కోకుంటే తిప్పలు తప్పవు
- ఇప్పటికైనా ట్రాన్స్‌కో స్పందించాలి



ఇందిరానెహ్రూనగర్‌లో..



గోపాల్‌నగర్‌లో ఫ్యూజ్‌బాక్స్



గోపాల్‌నగర్‌లో రోడ్డు పక్కన..

గౌతంనగర్: వేసవి మొదలైంది.. విద్యుత్ వినియోగం పెద్దఎత్తున పెరిగింది.. ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు పడే అవకాశం ఉంది.. నిప్పురవ్వలు ఎగిసిపడే అవకాశం లేకపోలేదు. అగ్ని ప్రమాదాలు జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ఇందిరానెహ్రూనగర్, మల్లికార్జుననగర్, గోపాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు భయాందోళనకు గురిచేస్తున్నాయి. కొన్నిచోట్ల ఎత్తు తక్కువగా ఉండి వైర్లు కిందకు వేలాడుతుంటే మరి కొన్నిచోట్ల చుట్టూ కంచె లేకపోవడం, చెత్తతో నిండిపోయి ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండా కాలంలో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతులతో పాటు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వీధి కుక్కల నుంచి కాపాడండి

పలువురు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

కాప్రా: నగరవ్యాప్తంగా వీధి కుక్కల బెడద తీవ్రమై చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం, తీవ్ర గాయాల పాలవడం చూస్తున్నాం. వీధి కుక్కల సమస్యతో కాప్రా సర్కిల్‌లోని పలు కాలనీలవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాప్రా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్ వివిధ శాఖల అధికారులు, కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు, స్వయం సహాయక బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో డాగ్ స్క్వాడ్ బృందాలు సరిగ్గా విధులు నిర్వర్తించడం లేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొందరు చికెన్ సెంటర్ల నిర్వాహకులు, మటన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయడంతో కుక్కలు మరింత రెచ్చిపోతున్నాయన్నారు. వ్యర్థాలను ఇష్టానుసారంగా పడేసే మాంసం సెంటర్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో వీధి కుక్కల సమస్య నివారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వెటర్నరీ అధికారి నాయక్, ఏఎంహెచ్ఓ డాక్టర్ స్వప్నరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, అధికారులు వెంకటేశం, సీసీఎస్ ప్రతినిధి ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు మర్రి మోహన్‌రెడ్డి, వెంకటాచలం, లక్ష్మణ్‌గౌడ్, రమేష్ యాదవ్, వెంకులు, లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి

ఉప్పల్: వీధి కుక్కల నివారణ, వాటిపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. చిలుకానగర్ విద్యార్థులకు అవగాహన కల్పించి కరపత్రాలను అందించారు. ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి, డా.జివ్యనాయక్, డీఈ చందనతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. వీధి కుక్కలు కనబడినా, వెంటపడినా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కుక్కల బెడద ఉంటే ఫోన్: 040–21111111.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా..



ఆదర్శనగర్‌లో టైలర్స్ డే వేడుకల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన మేరు కులస్తుల ఆత్మగౌరవాన్ని తెలంగాణ ప్రభుత్వం పెంచిందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్ ఆదర్శనగర్‌లో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైన ఆమె టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మేరు ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించి మేరు కులస్తులకు ప్రాధాన్యం కల్పించారన్నారు. రానున్న రోజుల్లో మేరు కులస్తుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. మేరు సంఘం ప్రతినిధులు రాపర్తి శ్రీనివాస్, విజయ్‌కుమార్, నరేష్, శ్రీరాములు, నర్సింగరావు, వెంకటేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, సత్యనారాయణ, భద్రయ్య, కళ్యాణ్, కమలాకర్, విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకుడు బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సమస్యలు గాలికి..



జోడో యాత్రలో వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలకు పరిమితమై అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ఇందుకు నిదర్శనం బోడుప్పలేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం 26, 27 డివిజన్ల పరిధిలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, మూడు నెలల క్రితం యాదవబస్తీలో కొత్త రోడ్లను వేసేందుకు తవ్వి వేయకుండా వదిలేశారన్నారు. నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి ప్రస్తుతం రోడ్లు వేయమంటే నిధులు లేవని చెబుతున్నారన్నారు. కార్పొరేటర్లు పోగుల నర్సింహరెడ్డి, ప్రొద్దుటూరు శోభారాణి వెంకటేశ్‌గుప్త, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి పాస్నం తరుణ్‌గౌడ్, తోటకూర రజని రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున నగర్ కాలనీలో చైన్ స్నాచింగ్

కుషాయిగూడ: కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగార్జుననగర్ కాలనీలో మంగళవారం పట్టపగలు చైన్ స్నాచింగ్ జరిగింది. కాలనీలో నివసించే నాగమణి అనే 70 ఏళ్ల వృద్ధురాలు తన ఇంటి ఎదుట షెటర్‌లో పడుకొని ఉంది. అటువైపుగా వచ్చిన ఓ దుండగుడు షటర్‌లోకి ప్రవేశించి వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

స్వచ్ఛత అందరి బాధ్యత

కుషాయిగూడ: స్వచ్ఛత అంశాన్ని ఉద్యోగులు, కార్మికులంతా సామాజిక బాధ్యతగా భావించాలని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్ (ఎన్‌ఎఫ్‌సీ) సీఈ డాక్టర్ కోమల్ కపూర్ అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి ఎన్‌ఎఫ్‌సీలో నిర్వహిస్తున్న స్వచ్ఛత వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన 5 కేఎం వాక్‌థాన్‌లో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎన్‌ఎఫ్‌సీ పరిసరాలను శుభ్రం చేసి సంస్థ ఆవరణలో కోమల్ కపూర్ మొక్కలు నాటారు. ఎన్‌ఎఫ్‌సీ డీసీఈలు విజయరాఘవన్, డాక్టర్ డీఎస్ శెట్టి, మారుతీరాం, రాజేష్ కుమార్, ఎం.శివకుమార్, ప్రసాద్, డాక్టర్ ఆర్.మురుగయ్య, జీఎం ఆరోరా, సీఐఎస్‌ఎఫ్ కమాండెంట్ రాహుల్‌సింగ్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎఫ్‌సీలో మొక్కలు నాటుతున్న సంస్థ సీఈ కోమల్ కపూర్

పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలి

కాప్రా: సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్యంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కాప్రా, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు అన్నారు. కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఓ సమావేశంలో సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్యం, చెత్త సేకరణ సమస్యలను మంగళవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ అని అధికారులు చెబుతూ పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటింటికీ చెత్త సేకరణలో పలు కాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కొందరు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో పడేస్తున్నారని ఆరోపించారు. దీంతో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయని అన్నారు. మరో వైపు చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాప్రా, సీసీఎస్ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రామశాస్త్రి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సైఫ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

అల్వాల్: సీనియర్ మెడికో సైఫ్ చేతిలో బలైన మెడికో విద్యార్థిని డాక్టర్ దరావత్ ప్రీతినాయక్ ఆత్మహత్యకు నిరసనగా మంగళవారం అల్వాల్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అల్వాల్ సర్కిల్ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి అర్పించారు. డాక్టర్ సైఫ్ ర్యాగింగ్ విషయం కాకతీయ మెడికల్ కాలేజీలో హెచ్‌ఓడీ, కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి వచ్చిన రోజే కఠిన చర్యలు తీసుకొని ఉంటే ప్రీతినాయక్ బతికి ఉండేదన్నారు. డాక్టర్ సైఫ్‌ను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా విచారించి శిక్షించాలన్నారు. బీజేపీ నాయకులు దండుగుల వెంకటేష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి



మేడిపల్లి: పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపాల్ కార్యాలయంలో మంగళవారం ఆయన రెవెన్యూ, ఆఫీసర్లతో ప్రాపర్టీ ట్యాక్స్ వసూలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఆస్తి పన్ను వసూళ్లను జోరుగా చేపట్టాలన్నారు. ఆస్తి పన్నుతో పాటు ట్రేడ్‌లైసెన్స్‌ల ఫీజులు వసూలు చేయడం, లైసెన్స్ లేని వ్యాపారులకు లైసెన్సులు జారీ చేయాలని కోరారు. ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ జ్యోతిరెడ్డి, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీవరేజ్ డైవర్షన్ పనుల్లో వేగం పెంచాలి

మల్లాపూర్: పటేల్‌కుంట చెరువు వద్ద చేపడుతున్న సీవరేజ్ డైవర్షన్ పనులను వేగవంతం చేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రూ.1.80 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులను కూడా ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ పవన్, బీఆర్‌ఎస్ నేతలు రాంచందర్, మంగోల్ శివకుమార్, కట్ట బుచ్చన్నగౌడ్, రఫీక్, రాజు, శ్రీను, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై కుక్కల దాడి

మల్లాపూర్: మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీలో ఓ బాలుడిపై వీధికుక్కలు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీకి చెందిన కిషోర్ కూమారుడు అత్రిత్(6) నాలుగు రోజుల క్రితం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా రెండు వీధి కుక్కలు దాడి చేశాయి. కుక్కల భయానికి బాలుడు పరుగెత్తుకుంటూ ఇంట్లోకి వస్తుండగా కింద పడటంతో గాయాలయ్యాయి. కాలనీల్లోని వీధి కుక్కలను పట్టుకెళ్లాలని కాలనీవాసులు కోరుతున్నారు.

అబ్బురపరిచిన సైన్స్ ఫెయిర్

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ సేవలను కొనియాడారు. విద్యార్థులు సృజనాత్మకతతో పలు నమూనాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు అబ్బురపరచడంతో పాటు ఆలోచింపజేశాయి. విద్యార్థులను రాబోయే తరానికి కాబోయే శాస్త్రవేత్తలుగా ఆయా స్కూళ్లకు ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రముఖులు అభివర్ణించారు. శాస్త్ర సాంకేతిక రంగంలో దూసుకుపోతున్న తరుణంలో విద్యార్థుల ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆయా స్కూళ్ల నిర్వాహకులకు సూచించారు.


లిటిల్ ఫ్లవర్ కళాశాలలో..



ఉప్పల్: ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాలలో సైన్స్ డేకు ముఖ్య అతిథిగా ఎన్‌ఆర్‌ఎస్ డిప్యూటీ సైంటిస్టు డా.జి.శ్రీనివాస్ హాజరై ప్రిన్సిపల్ విన్సెంట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్‌లో

ఉప్పల్: ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవిందర్‌రెడ్డి హాజరై ప్రిన్సిపల్ చందన శ్రీనివాస్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 60 మంది చిన్నారులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు.



లోటస్ ల్యాప్ స్కూల్‌లో..

బోడుప్పల్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ డేకి పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



కాప్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



కాప్రా: కాప్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అబ్బురపరిచాయి. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బాలమణి, ఉపాధ్యాయులు, జనార్దన్ ఫౌండేషన్ ప్రతినిధులు జయరాం ప్రసాద్, గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో..



కుషాయిగూడ: ఈసీఐఎల్‌లోని శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ప్రభు విద్యార్థులను అభినందించారు. విద్యార్థినులు ఆదిమూలం అక్షయ, పల్లె లియోరా రూపొందించిన గుండె పనితీరు ఎగ్జిబిట్ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఓల్డ్ అల్వాల్‌లోని పల్లవి ప్రోగ్రెసివ్ పాఠశాలలో

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని పల్లవి ప్రోగ్రెసివ్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు అల్వాల్ సీఐ గంగాధర్ హాజరై స్కూల్ డైరెక్టర్ మాధవరెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలతారెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.





విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో..

బోడుప్పల్: చెంగిచర్లలోని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డేలో పాఠశాల డైరెక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు అనిల్ అయ్యంగార్, ఆకవరం సౌజన్యరెడ్డి, ప్రిన్సిపాల్ నీలిమా తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్: శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌కు స్కూల్ ఏజీఎం సతీష్, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి, మల్లిఖార్జున్, సనమ్‌జీ, రాజేంద్రప్రసాద్, శ్రీకీర్తి తదితరులు పాల్గొన్నారు.